· TUESDAY, OCTOBER 26, 2010 ·

THE HINDU

INDIA'S NATIONAL NEWSPAPER SINCE 1878

# Brain stroke is leading cause of disability, says doctor

## Lalitha Hospital plans programmes on World Stroke Day

Staff Reporter

- The theme of World Stroke Day being observed on October 29 is "1 in 6"
- Stroke Volunteer Network will be inaugurated tomorrow

**GUNTUR:** One in six people worldwide will have a stroke in their life time. The theme of World Stroke Day observed on October 29 is "1 in 6,", an innovative campaign launched by World Stroke Organisation (WSO).

"The campaign calls for immediate action to address the epidemic of stroke and the WSO is advocating a comprehensive and continuous approach, from prevention to treatment and towards rehabilitation and long-term support," said Dr. P Vijaya of Lalitha Super Specialties Hospital, Guntur.

### Six factors

Dr. Vijaya said six risk factors of stroke were hypertension, diabetes, smoking and alcohol, hereditary, heart disease and obesity. She also explained any sign of sudden weakness, numbness or tingling in the face, arm or leg, sudden and temporary loss of speech, sudden loss of, vision, reeling sensation, severe and unusual headache and loss of balance and difficulty in walking.

"Brain stroke is the leading cause of disability and second leading cause of death. Of late, the younger population is getting affected and still the awareness over strokes is low," Dr. Vijaya said.

Keeping in line with the WSO's message, Lalitha Hospital is planning for a slew of programmes in the run up to the World Stroke Day.

A Stroke Volunteer Network in collaboration with Indian Red Cross Society, Guntur at Hindu College will be inaugurated on Wednesday. Young people would be invited to become 'stroke ambassadors.'

### Screening camp

On Thursday, free consultation and screening (BP, ECG & sugar test) would be done for pensioners and senior citizens at Pension Home, Taluka Office compound followed by a live interaction programme on stroke by Dr. P. Vijaya on Siti Cable.


· SATURDAY, OCTOBER 30, 2010 ·

THE HINDU

INDIA'S NATIONAL NEWSPAPER SINCE 1878

# Stroke awareness programme held

**GUNTUR:** A stroke awareness programme was organised at Lalitha Super Specialities Hospital here on Friday on the occasion of World Stroke Day 2010. Doctors gave the message that 'controlling hypertension will prevent half of the strokes'. In an interactive session, several patients shared their experiences and suggested to people to adapt preventive measures. Dr. P Vijaya gave a presentation on what a stroke was, it's symptoms and treatment procedures.




గుంటూరు

ప్రజాశక్తి

8 పేజీలు

బుధవారం 27-10-2010


# పక్షవాతంపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి - గుంటూరు

ఈ నెల 29న వరల్డ్ స్ట్రోక్ డే 2010న 1 ఇన్ 6 అనే నినాదంతో ఓ వినూత్న కార్యమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గుంటూరు డిస్ట్రిక్ బ్రాంచి వారి సహకారంతో, అంకినీడు స్ట్రోక్ సెంటర్, లలితాసూపర్ స్పెషాలిటీస్ వైద్యులు చేపట్టారు. ఇందులో భాగంగా 27 నుండి 29 వరకు పక్షవాతం వ్యాధిపై కనీస అవగహన కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 27న హిందూ కళాశాల ప్రాంగణంలో, 28న తాలూకా కార్యాలయంలో, 29న మీడియా ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు చేసి వ్యాధి నివారణపై సలహాలు ఇచ్చేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లలితా సూపర్ స్పెషాలిటీ నిర్వహాలు డాక్టర్ పి విజయ మాట్లాడుతూ దేశంలో పక్షవాతం వల్ల రోజుకు రెండు వేల మంది చనిపోతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరు పక్షవాతానికి గురౌతున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి ఆరు సెకండ్లకి ఒకరు చనిపోతున్నారన్నారు. పక్షవాతం రావటానికి ముఖ్యంగా బీపి, సుగర్, ధూమపానం, మద్యపానం, వంశపారంపర్యం, ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు కారణమని వివరించారు. శరీరంలో ఒకవైపు మొద్దుబారటం, చచ్చుబడటం, మాట సరిగా రావడం, అయోమయంగా మాట్లాడటం, చూపు మనక, రెండుగా కనబడటం, స్పృహకోల్పోవడం ఈ వ్యాధి లక్షణాలన్నారు. పక్షవాతం అంటే బ్రెయిన్ అటాక్ అన్నారు. ఈ వ్యాధికి గురైన వారంతా 50 సంవత్సరాలలోపు వారే అన్నారు.









వివరాలు వెల్లడిస్తున్న వైద్యురాలు పి. విజయ

# ఈనాడు గుంటూరు

గురువారం 28 అక్టోబరు 2010 16 పేజీలు


## పక్షవాతంపై అవగాహనకు వలంటీర్ల సేవలు





వివరాలను వెల్లడిస్తున్న విజయ, సమావేశాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

**గుంటూరువిద్య, న్యూస్‌టుడే:** పక్షవాతం రావడానికి కారణాలు, నివారణకు ఉన్న వైద్య విధానాలపై సమాజాన్ని చైతన్య పర్చడమే తమ లక్ష్యమని స్ట్రోక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అంకినీడు స్ట్రోక్ సెంటర్, లలితా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, రెడ్‌క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్ట్రోక్ వలంటీర్ నెట్‌వర్క్ పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. హిందూ కళాశాలలోని ఎ.డి. హాలులో రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి జి.వై.ఎన్.బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యులు చిగురుపాటి వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విజయ మాట్లాడుతూ 'ప్రివెంట్ పెరాలసిస్, సేవ్ బ్రెయిన్' నినాదంతో స్ట్రోక్ వలంటీర్లుగా చేరిన యువత పక్షవాతంపై చుట్టుపక్కల వారికి అవగాహన కల్పిస్తూ ఉంటారని పేర్కొన్నారు. వారికి బ్యాడ్జీ, స్ట్రోక్ పాకెట్‌కార్డును అందిస్తున్నామన్నారు. ఎఫ్.ఎ.సి.టి. పరీక్ష ద్వారా పక్షవాతం లక్షణాలను గుర్తించవచ్చని ఆమె చెప్పారు. దీంతో రోగికి సకాలంలో వైద్యం అందించే వీలుంటుందన్నారు. వైద్యులు ఎన్.వి.ఎస్.చౌదరి, మురళీబాబూరావు, పి.వి.రాఘవశర్మ, ఫణికుమార్, నూతక్కి శ్రీనివాసరావు, సుబ్బారాయుడు, యాస్మిన్, వెంకట్, ఎ.వి.ఎల్.నరసింహారావు, నూతలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గురువారం | అక్టోబర్ | 28 | 2010
4 సాక్షి 24|7
గుంటూరు సిటీ

# ప్రాథమిక అవగాహనతో పక్షవాతం నివారణ

గుంటూరు ఎడ్యుకేషన్, న్యూస్‌లైన్

వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా స్థానిక హిందూ కళాశాలలో బుధవారం స్ట్రోక్ వాలంటరీ నెట్‌వర్క్ కార్యక్రమం నిర్వహించారు. అంకినీడు స్ట్రోక్ సెంటర్, లలితా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖల సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి జి.వై.ఎస్.బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ పక్షవాతం గురించిన ప్రాథమిక సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు.

దీనివల్ల రోగికి సకాలంలో వైద్యం అందించవచ్చన్నారు. పక్షవాతానికి సంబంధించిన ప్రాథమిక అంశాలు, కారణాలు, వైద్యవిధానం, నివారణ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఫాస్ట్ అనే





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు, వైద్యవిధానాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో వివరిస్తున్న డాక్టర్ పి.విజయ

పరీక్షా విధానం ద్వారా పక్షవాతం లక్షణాలను గుర్తించే పద్ధతిని తెలిపారు. అనంతరం ఉత్సాహవంతులైన యువకులు స్ట్రోక్ వాలంటీర్లుగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లలితా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత డాక్టర్ పి.వి.రాఘవశర్మ, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పర్నికుమార్, కార్యదర్శి డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సుబ్బారాయుడు, జీజీహెచ్ ఆర్ఎంవో డాక్టర్ యాస్మిన్, గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్, వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి.ఎస్.చౌదరి, డాక్టర్ మురళీబాబూరావు, డాక్టర్ కె.ఎస్.ఎన్.చారి, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ఎ.వి.ఎల్.నరసింహారావు, డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, డాక్టర్ పెరుమాళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ సురేష్‌కుమార్, చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, లలితా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.లలిత, గుంటూరు మెడికల్ కళాశాల, లతా నర్సింగ్ కళాశాలల వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

4 వసంతంలోకి
సూర్య
గుంటూరు
గురువారం 28, అక్టోబరు 2010 పేజీలు 12



స్ట్రోక్ వాలంటీర్ నెట్‌వర్క్‌కు శ్రీకారం : 12లో



## స్ట్రోక్ వాలంటీర్ నెట్‌వర్క్‌కు శ్రీకారం

# పక్షవాతం అంటే బ్రెయిన్ అటాక్

## లలితా సూపర్‌స్పెషాలిటీ న్యూరాలజిస్టు డా.విజయ



గుంటూరు, క్రైం మేజర్‌న్యూస్

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరికి వారి జీవిత కాలంలో పక్షవాతం వస్తుందని, ఇది నమ్మలేని నిజం. అంతేకాక ప్రతి ఆరు సెకండ్లకి పక్షవాతంతో ఒకరు చనిపోతున్నారని లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥ విజయ వెల్లడించారు. విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

ప్రపంచ స్ట్రోక్ డేను పురస్కరించుకుని మనదేశంలో పక్షవాతం వల్ల రోజుకు 2 వేల మంది వరకు చనిపోతున్నారని ప్రతి నిమిషానికి ఒకరు ఈ వ్యాధికి గురవుతున్నారని డా॥విజయ తెలిపారు. 'పక్షవాతం అంటే బ్రయిన్ అటాక్' అని ఆమె వివరించారు. పక్షవాతం మొదలైన తరువాత ప్రతి నిముషానికి 20 లక్షల న్యూరాన్లు చనిపోతాయని ఆమె తెలిపారు. పక్షవాత లక్షణాలు కనబడిన వెంటనే రోగిని స్ట్రోక్ యూనిట్‌కు తీసుకురావాలని అలా తీసుకు రాగలిగితే థ్రాంబోలైటిక్ థెరపి ద్వారా రక్త ప్రసరణ పునరుద్ధరించి మెదడును ఎక్కువ దెబ్బతినకుండా జాగ్రత్త తీసుకోవచ్చన్నారు.

ప్రతి నిముషం విలువైనదని, 'టైమ్ లాస్ట్ ఈజ్ బ్రెయిన్ లాస్ట్' గా అభివర్ణించవచ్చన్నారు. కనీసం పక్షవాతంపై ప్రతిదేశంలోనూ పెద్దగా అవగాహన లేదని ఈ పరిస్థితిని అధిగమించటానికి ప్రపంచ స్ట్రోక్ ఆర్గనైజేషన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు అన్ని దేశాలలోని ప్రజలకు అవేర్‌నెస్ చేయడానికి ముందుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అంకినీడు స్ట్రోక్ యూనిట్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, గుంటూరు డిస్ట్రిక్ వారి సహకారంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు, అక్టోబర్ 28వ తేదీన సీనియర్ సిటిజన్స్‌కు తాలూకా ఆఫీసునందు ఉచిత కన్సల్టేషన్, స్క్రీనింగ్, బి.పి.ఇసిజి, షుగర్ పరీక్ష ఉచితంగా పరీక్షలు చేస్తారని ఆమె తెలిపారు.




అవార్డు అందుకుంటున్న డా.విజయ


# యువతకూ పక్షవాతం ముప్పు

- రోజుకి రెండు వేల మంది మృతి
- న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ వెల్లడి



పి.విజయ

**గుంటూరు వైద్యం:** పక్షవాతం వ్యాధి బారిన పడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉంటోందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని న్యూరాలజిస్ట్ పి.విజయ తెలిపారు. లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పలు విషయాలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరికి వారి జీవిత కాలంలో పక్షవాతం వస్తోందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆరు సెకెండ్లకు ఒకరు పక్షవాతంతో మృతి చెందుతున్నారని వివరించారు. మన దేశంలోనూ ఈ వ్యాధి వల్ల రోజుకు రెండు వేల మంది చనిపోతున్నారని చెప్పారు. తమ వైద్యశాలకు నెలకు 100 మంది ఈ సమస్యతో వస్తున్నారని, వీరిలో కేవలం 10 శాతం మందికే పక్షవాతంపై అవగాహన ఉందన్నారు. దీని వల్ల సగానికి పైగా తమ పని కూడా చేసుకోలేనంతగా అంగవైకల్యానికి గురవుతున్నారని చెప్పారు. అందువల్లనే పక్షపాతంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 29న వరల్డ్ స్ట్రోక్ డే నిర్వహిస్తున్నారన్నారు. గతంలో ఈ వ్యాధి వృద్ధుల్లోనే కనిపించేదన్నారు. ప్రస్తుతం పక్షవాతం కేసుల్లో 25 నుంచి 30 శాతం వరకు చిన్నవయసు వారిలోనే కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి, ధూమపానం, మద్యపానం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, ఊబకాయం ఉన్నవారికి పక్షవాతం రావడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కళ్లు తిరగటం, తాత్కాలికంగా దృష్టి మందగించడం, లేదా రెండుగా కనిపించడం, కాళ్లూ చేతులు ఉన్నట్టుండి బలహీనంగా అవడం, మాటల్లో తడబాటు వంటివన్నీ పక్షవాతానికి ముందస్తు సంకేతాలుగా భావించాలన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే కనీసం గంట లోపు స్ట్రోక్ యూనిట్ సౌకర్యం ఉన్న వైద్యశాలకు తీసుకురాగలిగితే వారికి థ్రాంబోలైటిక్ థెరపీ ద్వారా రక్తప్రసరణ పునరుద్ధరించి, మెదడు ఎక్కువగా దెబ్బతినకుండా కాపాడవచ్చన్నారు. అయితే దురదృష్టవశాత్తు ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్ల 10 శాతం మంది కూడా గంటలోపు ఆసుపత్రికి రావడం లేదన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించడానికి వీలుగా ఈ నెల 27న రెడ్‌క్రాస్ సొసైటీ, అంకినీడు స్ట్రోక్ యూనిట్ సంయుక్తంగా యువకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వీరు.తమ ప్రాంతంలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకొచ్చేవిధంగా చూస్తారన్నారు. 28న పిడుగురాళ్లకు తాలూకా ఆఫీసులోని ఆ సంఘం కార్యాలయంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తమ ఆసుపత్రిలో 29న ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు.




వరల్డ్ స్ట్రోక్ డే నినాదం



ఆరోగ్య సూత్రాలను వెల్లడిస్తున్న లలితా సూపర్ హాస్పిటల్స్ న్యూరాలజిస్టు డా. విజయ

# లలితా హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం

గుంటూరు క్రైమ్, మేజర్‌న్యూస్: 'వరల్డ్ స్ట్రోక్ డే - 2010' సందర్భంగా గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అంకినీడు స్ట్రోక్ సెంటర్, ది గుంటూరు జిల్లా రిటైర్డ్ అఫీషియల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తాలూకా ఆఫీసు ఆవరణలోని పెన్షన్ హోమ్ నందు ఉచిత మెడికల్ క్యాంప్, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమానికి ది గుంటూరు జిల్లా రిటైర్డ్ అఫీషియల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.సోమేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి అంకినీడు స్ట్రోక్ సెంటర్ వారు పెన్షన్ హోమ్ నందు ఉచిత మెడికల్ క్యాంప్ పెన్షనర్లకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లలితా సూపర్ స్పెషాలిటీ చీఫ్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ ప్రసంగిస్తూ ఉచితంగా బిపి, షుగరు, ఇసిజి పరీక్షలు పెన్షనర్స్ అసోసియేషన్ వారి సహకారంతో 2010 పక్షవాత దినోత్సవం సందర్భంగా చేపట్టామని, ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరికి వారి జీవితకాలంలో పక్షవాతం వస్తుందని, ప్రతి రెండు సెకన్లకు ఒకరు నిర్వీర్యులవుతున్నారని, ప్రతి ఆరు సెకనులకు ఒకరు పక్షవాతంతో చనిపోతున్నారని సకాలంలో స్పందించి మెదడును కాపాడుకోవాలని సూచించారు.

పక్షవాతం జబ్బు పెద్ద మహమ్మారి అని, మెదడులో రక్తనాళాలు గడ్డకట్టిన లేక చిట్లిన పెరాలసిస్ వస్తుందని, ఉన్నట్టుండి బూదరగా కనిపించడం, తల నొప్పి, వాంతులు అవడం, రక్తపోటు, మధుమేహం ఎక్కువగా ఉండడం లాంటి వాటిని పెరాలసిస్ లక్షణాలుగా గుర్తుంచుకోవాలని సూచించారు. పక్షవాతం వచ్చిన తరువాత కూడా చికిత్స ద్వారా చికిత్స ద్వారా ఆరోగ్యం పొందవచ్చునని, ఎక్కువగా వ్యాయామం ద్వారా ఆరోగ్యం సాధించవచ్చునని తెలియజేశారు. పెన్షనర్లకు, వృద్ధులకు లలితా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నందు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఖజానా ఉపసంచాలకులు వి.సుధాకర్, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.సాంబిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెపి వెంకటేశ్వర్లు, టి.తిరుపతయ్య, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎజెవివిఎల్ నరసింహా రావు, ఉపాధ్యక్షులు ఎ.శ్రీరామ చంద్రమూర్తి, ఎస్ఎం జిలాని, కె.కోటేశ్వర రావు, సిహెచ్‌పి దత్తాత్రేయులు, జాయింట్ సెక్రటరీలు కె.నరసింహా రెడ్డి, టి.రామమోహనరావు, డి.కోటేశ్వరరావు, టి.మనోహరం, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో సుమారు 300 మంది పెన్షనర్లకు, వృద్ధులకు ఉచితంగా మెడికల్ టెస్టులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మధుసూధన్, డాక్టర్ పతాంజలి, డాక్టర్ అనిత, డాక్టర్ జ్యోతి ఇతర వైద్యసిబ్బంది నిర్వహించారు.




ఆటోనగర్ । గుంటూరు రూరల్

# 'స్ట్రోక్ వాలంటీర్ నెట్‌వర్క్'కు శ్రీకారం

**గుంటూరు, అక్టోబర్ 27 (ప్రభాతవార్త :** వరల్డ్ స్ట్రోక్‌డే(2010) సందర్భంగా అంకినీడు స్ట్రోక్ సెంటర్, లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని హిందూ కళాశాల ప్రాంగణంలో ఏకా దండయ్య పంతులు హాలులో స్ట్రోక్ వాలంటీర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గుంటూరు బ్రాంచి కోశాధికారి జివైఎస్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్‌వివిఎస్ చౌదరి, డాక్టర్ మురళీబాబూరావులు సందేశమిచ్చారు. సామాజిక స్పృహ కలిగిన యువతీ యువకులు స్ట్రోక్ వాలంటీర్‌గా పేరు నమోదు చేసుకొని 'ప్రివెంట్ పెరాలసిస్- సేవ్‌బ్రెయిన్' అనే నినాదాన్ని బ్యాడ్జీలు, స్ట్రోక్ ప్యాకెట్ కార్డుద్వారా



వివరించినట్లు ప్రముఖ స్ట్రోక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ వివరించారు.

ఆమె పవర్ పాయింట్ ప్రజంటేషన్, వీడియో క్లిప్స్ ద్వారా పక్షవాతం గురించిన ప్రాథమిక అంశాలు, కారణాలు, వైద్యవిధానాలు, నివారణ, రిస్క్ ఫ్యాక్టర్స్ గురించి వివరించారు.

లలితా సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పివి రాఘవశర్మ, ఎఎంఎ అధ్యక్షులు డాక్టర్ పరిశ్చకుమార్‌లు పాల్గొన్నారు. జిజిహెచ్ సూపరిం టెండెంట్ డాక్టర్ ఫణిభూషణ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొని సూచనలు చేశారు.

జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు

# జీవచ్ఛవంలా మార్చే పక్షవాతం

నేడు అంతర్జాతీయ పక్షవాత నిర్మూలన దినం



సాక్షి మన గుంటూరు ఈస్ట్
29-10-2010

# వ్యాయామంతో పక్షవాతం అదుపు



# పక్షవాతం లక్షణాలను ముందుగానే గుర్తించాలి



డా.పి.విజయ

## గుంటూరు సిటీ

ఆంధ్రప్రభ